ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం, డిసెంబర్ 25, 2025 పేజీలు: 6

# యూరియా బేఫికర్..

- పకడ్బందీగా సరఫరాకు చర్యలు
- యాప్ ద్వారా బుకింగ్
- రైతులను వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు
- మిగతా ఎరువులు ఈ-పాస్ ద్వారా విక్రయాలు









**కామారెడ్డి, (ప్రజాజ్యోతి)**

యాసంగిలో రైతులకు యూరియా తిప్పలు తప్పించే దిశగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. వానాకాలం సీజన్లో ఎరువుల కోసం రైతులు గంటలు, రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడి ఇబ్బందులు పడ్డారు. చెప్పులు, పాసుబుక్కులు క్యూలైన్లలో పెట్టారు. పోలీస్ బందోబస్తుతో ఎరువులు సరఫరా చేసిన పరిస్థితులు ఎదుర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తాజాగా ఈనెల 20వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్‌తో యూరియా కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. యూరియా సరఫరా చేసే అంశంలో ప్రభుత్వ నిర్ణయంపై మొదట్లో స్పందన కనిపించకపోయినా తర్వాత యాప్ వల్ల ప్రయోజనం కలుగుతుందని ఆలోచనల్లోకి రైతులు వచ్చారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకుంటే మూడు విడతలుగా సమీప డీలర్ నుంచి యూరియా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

-మిగతా 2లో..




-అప్రమత్తంగా ఉండాలి -డాక్టర్ సురేష్

రామారెడ్డి డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)

ఈ చలికాలం లో చలి మామూలు కంటే విపరీతంగా చలిగాలులు వృధృతంగా ప్రజలను వనికిస్తున్నాయి. వణుకుతున్న గ్రామాలు వణుకు పడుతున్న జనాలు. దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు వాతావరణ మార్పులతో స్వైర విహారం చేస్తున్న వైరస్‌లు జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న ప్రజలు మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి ఉంటుందన్న వాతావరణశాఖ జాగ్రత్తగా

2 లో

క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్



2 లో

# యూరియా బేఫికర్

ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన యాప్‌ను ప్లేస్టోర్ ద్వారా మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకుని యూరియాను బుక్ చేసుకోవచ్చు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా వాడకం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో యాప్ ద్వారా యూరియా బుకింగ్‌తో సరఫరా చేయడం అవసరం మేరకే యూరియా వినియోగం కూడా అవుతుందని ఆలోచనలో ఉన్నారు. మొబైల్ యాప్ ద్వారా రైతులు యూరియా బుక్ చేసిన వెంటనే మొబైల్‌కు ఐడీ వస్తుంది. దాని ఆధారంగా రైతులు తాము ఎంచుకున్న డీలర్ నుంచి యూరియా కొనుగోలు చేసుకోవచ్చు. అంతేకాకుండా యాప్‌ను ఓపెన్ చేయగానే ఏ డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉన్నాయో కూడా తెలుస్తుంది. దానికి అనుగుణంగా యూరియా బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుక్ చేసుకున్న 48 గంటల్లోనే యూరియా తీసుకోవాల్సి ఉంటుంది.

ఎకరానికి మూడు బస్తాలు..

యూరియాను యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని తీసుకోవలసి ఉంటుంది. మిగతా ఎరువులు ఈ-పాస్ ద్వారా నేరుగా డీలర్లు విక్రయిస్తారు. యూరియా సరఫరాను పారదర్శకంగా చేపట్టే దిశగా యూరియా బుకింగ్ 15 రోజులకు ఒకసారి చేసుకునే వీలు కల్పించారు. రైతుకు ఎకరానికి మూడు బస్తాల చొప్పున ఇస్తారు. రైతుకు పది ఎకరాల సాగు ఉంటే యూరియా బస్తాలు మూడు చొప్పున 30 బస్తాలు సరఫరా చేస్తారు. ప్రస్తుతం కేటాయింపుల్లో అడిగినంత సరఫరా చేసే విధంగా నిర్ణయించారు. ఐదు నుంచి 20 ఎకరాల వరకు ఉన్న వారికి మూడు విడతల్లో, 20ఎకరాల పైన ఉన్నవారికి నాలుగు విడతల్లో యూరియా బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. యాప్‌లో వివరాల ఆధారంగా యూరియా సరఫరా పంపిణీ పారదర్శకత ఉంటుందని అధికారులు చెబుతున్నారు. డిజిటల్ వ్యవస్థ ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం యాప్ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సరికొత్త విధానం ద్వారా ఎరువుల సరఫరా సాఫీగా జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

సాంకేతిక సమస్యలకు చెక్

రైతులకు యూరియాను పారదర్శకంగా ఇబ్బందులు లేకుండా సరఫరా చేసే దిశగా తీసుకువచ్చిన యాప్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తున్నారు. ఫోన్ నంబర్ సమస్యతోపాటు యాప్ హ్యాంగ్ కావడం వాటి సమస్యలు వస్తున్నాయి. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు సమస్యలు అన్నిటిని తొలగించి యాప్ సవ్యంగా ఉపయోగపడే విధంగా మార్పులు చేశారు. యూరియా బుకింగ్‌లో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. జిల్లాలో ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు కనిపిస్తే వ్యవసాయ అధికారులు యాప్ తయారుచేసిన నిపుణులకు సమాచారం ఇవ్వడంతో వాటిని తొలగిస్తున్నారు. మూడు రోజులుగా సాంకేతిక సమస్యలు దాదాపుగా తొలగించి రైతుల ఇబ్బందులు తొలగించినట్లుగా తెలుస్తోంది.

# చలిపంజా



ఉండాలంటున్న వైద్య నిపుణులు చలిపులి వణికిస్తోంది. భానుడి భగభగలు మాయమై, ఎముకలు కొరికే చలి పంజా విసురుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో 'చలి జ్వరం' ఇంటింటినీ పలకరిస్తోంది. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన ఈ మార్పులతో వైరస్‌లు స్వైరవిహారం చేస్తున్నాయి. ఫలితంగా ప్రతి ఇంటా జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పుల బాధితులు కనిపిస్తున్నారు. రానున్న మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

సాధారణంగా మన శరీర ఉష్ణోగ్రతను..!

మెదడులోని 'హైపోథాలమస్' గ్రంథి నియంత్రిస్తుంది. అయితే, బయట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోతే శరీరంలోని ఉష్ణ నియంత్రణ వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు 5 నుంచి 13 డిగ్రీల మధ్యే రికార్డవుతుండటంతో బాడీ మెకానిజం దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి బీపీ పెరగడం, తద్వారా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ..!

ముఖ్యంగా చిన్నపిల్లలను ఉదయం సుమారు గ్రామాల నుండి 7 గంటల నుండి సుమారు 8 గంటల వరకు ప్రైవేట్ బస్సులలో పాఠశాలలకు పంపుతున్న తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించాలి. నిర్లక్ష్యం చేసిన పిల్లలలో ఫిట్స్ వచ్చే అవకాశాలు చాలావరకు ఉంటాయని, నిమోనియా, తో పాటు జ్వరం కు సంబంధించిన వ్యాధులు సోకే అవకాశాలు ఉంటాయి. కనుక పాఠశాలలకు పంపేటప్పుడు స్వెటర్లు, మంకీ క్యాప్, తోపాటు చేతులకు గ్లౌజులు కచ్చితంగా వాడాలి.

చలి నుంచి ఉపశమనం కోసం..!

'ఆల్కహాల్ తీసుకోవడం'సమస్యకు పరిష్కారం కాదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మద్యం తాగేటప్పుడు రక్తనాళాలు వ్యాకోచించి శరీరానికి తాత్కాలికంగా వెచ్చదనం లభించినప్పటికీ, ఆ తర్వాత ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా పడిపోతే, అది 'హైపోథెర్మియా' వంటి ప్రాణాంతక స్థితికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రోజంతా గోరువెచ్చని నీటినే తాగాలని, ఇది గొంతు సమస్యలను దూరం చేయడమే కాకుండా శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుతుందని చెబుతున్నారు.

బయటకు వెళ్లేటప్పుడు..!



స్వెట్టర్లు, మఫ్లర్లు, గ్లౌజులు తప్పనిసరిగా ఉపయోగించాలని, ముఖ్యంగా ముక్కు, చెవుల ద్వారా చలి గాలి లోపలికి వెళ్లకుండా జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. శ్వాసకోశ సమస్యలున్న వారు రోజుకు రెండుసార్లు ఆవిరి పడితే ఊపిరితిత్తులకు ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి తాజా ఆకుకూరలు, పండ్లు, ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, ఆస్తమా రోగులు ఈ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళల్లో ప్రయాణాలు మానుకోవడం ఉత్తమమని, చలి తీవ్రత పెరిగే కొద్దీ బ్యాక్టీరియా విజృంభణ కూడా పెరుగుతుంది కాబట్టి స్వల్ప లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయవద్దని వైద్యాధికారి సురేష్ తెలిపారు.

# క్రిస్మస్‌పర్వదిన శుభాకాంక్షలు



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ డిసెంబర్ 25న జరుపుకునే జీసస్ క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ తరపున సిపి సాయి చైతన్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవితం సాగించాలని ఆకాంక్షించారు. ఈర్ష్య, ద్వేషం, అసూయలతో నిండిన చీకట్లను పారద్రోలి, ప్రేమ అనే దీపాన్ని వెలిగించి పది మందికి వెలుగును పంచాలని సూచించారు.
ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా, సోదర భావంతో మెలుగుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ పర్వదినం సమాజంలో ప్రేమ, కరుణ, ఐక్యత భావాలను మరింత బలపరచాలని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ ల నియామకం



నిజామాబాద్ : డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)
భారత ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్ గా నిజామాబాద్ సీనియర్ న్యాయవాది చింతకుంట సాయి రెడ్డి అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా సీనియర్ న్యాయవాదులు బండారి కృష్ణ ఆనంద్, మల్లెపూల జగన్మోహన్ గౌడ్,దయవార్ నాగేశ్వర్, ఆకుల. సురేష్, పపడిగేల వెంకటేశ్వర్, టి నరసింహారెడ్డి, రుయాడి.రాజేశ్వర్ లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వీరు నిజామాబాద్ జిల్లా లో కేంద్ర ప్రభుత్వం సంబంధించిన పెండింగ్ లో ఉన్నటువంటి కోర్టు కేసులను పరిష్కరించడంలో ప్రభుత్వం తరఫున వాదించడం జరుగుతుంది. వీరు మూడు సంవత్సరాలు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ పదవిలో కొనసాగుతారని న్యాయ మంత్రిత్వ శాఖ సెక్రెటరీ ఉత్తర్వులు లో పేర్కొన్నారు. నిజామాబాద్ న్యాయవాదులకు ఈ అవకాశం దక్కడం పట్ల న్యాయవాదులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నాడు సీఏలు.. నేడు సర్పంచులు

**సదాశివనగర్ డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలో నాడు గ్రామ సిఏలుగా సేవలందించిన వారు నేడు సర్పంచులుగా గెలవడం రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరిగాయి. ముదేగా%శీ%, జనగాం, తిమ్మాజివాడి, భూంపల్లి గ్రామాలలో సీఏలుగా (కాంట్రాక్ట్ ఎంప్లాయిస్/కమ్యూనిటీ యాక్టివిస్టులు) పనిచేసిన యువకులు నేడు గ్రామాల సర్పంచులుగా బాధ్యతలు స్వీకరిస్తూ ప్రజాస్వామ్యంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నారు.

గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై నిత్యం ప్రజలతో మమేకమై పనిచేసిన వీరు, తమ అనుభవాన్ని పాలనలో ఉపయోగించాలని సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించి సర్పంచులుగా ఎన్నిక కావడం ద్వారా యువతకు రాజకీయాల్లో అవకాశాలు ఉన్నాయనే సందేశాన్ని ఇచ్చారు. ప్రత్యేకంగా తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పనులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంగా పనిచేసే గ్రామ



పంచాయతీల బలోపేతం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.

# పెద్దమల్లారెడ్డి సర్పంచ్‌కు గంప అభినందనలు

**భిక్కనూర్, ప్రజా జ్యోతి :**

బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఆత్మీయత సమ్మేళనం రాజకీయ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. వెలమ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ కోడూరి సాయగౌడ్ తో పాటు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కోడూరి సాయ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి గంప గోవర్ధన్ మాట్లాడారు. గ్రామ పాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలతో ఉండాల్సిన అనుబంధంపై విలువైన సూచనలు చేశారు.

సర్పంచ్ పదవి ప్రజాసేవకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. రాజకీయంగా భేదాలు లేకుండా గ్రామ ప్రజల సమస్యలను



పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడమే నిజమైన విజయమని అన్నారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అభినందించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# జాగ్రత్త...! ఆదమరిస్తే అంతే

### - ఎన్నికల ఖర్చుల వివరాలు

### - ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

రామారెడ్డి డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)

స్థానిక పల్లె పోరులో జరిగిన పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ఖర్చుల సమర్పణకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి, గెలిచినా, ఓడినా, అభ్యర్థులందరూ ఫలితాల ప్రకటన తర్వాత 45 రోజుల్లోపు తమ ఖర్చు వివరాలను సమర్పించాలని పేర్కొంది.

గెలిచినా, ఓడినా, అభ్యర్థులందరూ ఖర్చు వివరాలను సమర్పించాలి. దీనికోసం ఒక ఖాతాను తెరిచినట్లు తెలిసింది. ఖర్చు వివరాలను స్థానిక ఎంపీడీవో లకు సూచించిన ప్రొఫార్మాలో సమర్పించాలి.వారు ఎన్నికల సంఘానికి నివేదిస్తారు.పోటీ చేయాలనుకునే అభ్యర్థులు జాగ్రత్తగా ఉండండిప్రచార ఖర్చు వివరాలను గడువులోపు సమర్పించాలి. నిర్లక్ష్యం చేస్తే, గెలిచిన అభ్యర్థి తన పదవిని కోల్పోతారు. ఓడిపోయిన అభ్యర్థులు మూడేళ్ల పాటు ఏ ఎన్నికల్లోనూ పాల్గొనడానికి అనర్హులు అవుతారు. పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయి, పార్టీ గుర్తులతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలవాలనుకునే అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలి. వారు భవిష్యత్తులో పోటీ చేయాలనుకుంటే, ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. వారు ఏదైనా నిర్లక్ష్యం చూపిస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.పంచాయితీ ఎన్నికల యుద్ధం ముగిసింది. పోటీ చేసే అభ్యర్థులందరూ తమ ఖర్చులను సమర్పించాలి. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం, అభ్యర్థులు నామినేషన్ వేసిన తేదీ నుండి 45 రోజుల లోపు ఫలితాలు ప్రకటించే తేదీ వరకు, వారు ఎంత ఖర్చు చేశారో వివరంగా నివేదికను సమర్పించాలి. మొదటి దశలో పోటీ చేసిన వారు జనవరి 24 లోపు, రెండవ దశలో జనవరి 27 లోపు, మూడవ దశ అభ్యర్థుల వివరాలను జనవరి 30 లోపు అందించాలని ఎస్ఇసి. పేర్కొంది.

నామినేటెడ్ ప్రాంతం యొక్క జనాభా

5,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ సర్పంచులు 250000/- వరకు కనిష్టం ఖర్చు,5,000 కంటే తక్కువ జనాభా గ్రామ సర్పంచులు 1,50,000/ల వరకు ఖర్చు వివరాలు సమర్పించాలి. అదేవిధంగా వార్డు 5000 కంటే ఎక్కువగా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు 50,000/- వరకు ఖర్చు కు సంబంధించి,

5000 లోపు జనాభా ఉన్న వార్డు సభ్యులు

30,000/- రూపాయల ఖర్చులకు సంబంధించిన ఫార్మాట్ ను సర్పంచులు వార్డ్ మెంబర్లు నిర్ణీత తేదీలలోపు ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు తమ యొక్క ఖర్చుల వివరాలను సమర్పించాలని రామారెడ్డి మండల స్థానిక ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**ఎల్లారెడ్డి, డిసెంబర్-24 (ప్రజా జ్యోతి)**

ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి బుధవారం ఎల్లారెడ్డి ఎంపీడీఓ తాహెరా బేగం, సోమిర్యాగాడి తాండ సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని సోమిర్యాగాడి తాండకు చెందిన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహెరా బేగం, సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్, ఎంపీవో ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# సీనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**గాంధారి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా ఇందిరా గాంధీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ సెలెక్షన్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ఎన్ఆర్కే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.ఎన్ఆర్కే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన సగ్గిడి భార్గవి, పొడలా భావన, వరలక్ష్మి, పి.పావని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ సెక్రటరీ, పోతంగల్ కలాన్ పాఠశాల పీడీ నాగరాజు తెలిపారు.ఎంపికైన ఈ క్రీడాకారులు ఈ నెల డిసెంబర్ 25 నుంచి 27 వరకు కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్న సీనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కామారెడ్డి జిల్లా జట్టు తరపున పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల ఎంపికపై అకాడమీ నిర్వాహకులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# గాంధారిలో వేడుకలకు ముస్తాబైన చర్చి

**గాంధారి మండలం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలో గల చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరై ప్రార్థనల్లో నిర్వహించనున్నారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చిల్లో అన్నీ వసతులను కల్పించారు.



# ఉపాధ్యాయుల సమస్యలపై సమీక్ష

**కామారెడ్డి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర సంఘ కార్యాలయం హైదరాబాదులో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది . రాష్ట్ర అధ్యక్షుడు జి సదానంద గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జే గజేందర్ ల అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను గురించి కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పంపరి ప్రవీణ్ ప్రసంగిస్తూ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను గురించి కామారెడ్డి జిల్లా పక్షాన విన్నపించడం జరిగింది. ఇందులో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు చేయాలని కోరాడు. ఇప్పటివరకు 13 రాష్ట్రాల నుండి కోర్టులో కేసు వేయబడినవి దీనికిగాను జనవరిలో రాష్ట్రంలో ధర్నాకి పిలుపునిచ్చారని, అలాగే ఫిబ్రవరి మొదటి వారంలో ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ఎవరు అధైర్యపడవద్దని హామీ ఇస్తూ పెండింగ్ బకాయిలు, సరెండర్ బిల్స్ తప్పకుండా క్లియర్ అవుతాయి అన్నాడు. తర్వాత జిపిఎఫ్ బకాయిలు విడుదల చేపిస్తామని, రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రధాన ఉపాధ్యాయులు దగ్గ నుండి చేపించడం జరుగుతోందని, దీనికి సంబంధించిన నిధులు కూడా త్వరలో విడుదల చేపిస్తాం. వేసవి సెలవులలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఎన్ ఎన్ డి లీవ్స్ పై




అడిషనల్ డైరెక్టర్ లింగయ్య రాష్ట్ర పక్షాన రిప్రెజెంట్ చేయడం జరిగింది. ఈ ఎల్ ఎస్ తప్పక ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డి జిల్లాకు రాష్ట్ర సైన్సు పేరు నిర్వహించు అవకాశం వచ్చినందుకు కామారెడ్డి జిల్లా ఎస్టీయూటీఎస్ పక్షాన గర్వంగా ఉందని తెలిపాడు. జనవరి మాసంలో టెట్ పరీక్ష రాసేటి ఉపాధ్యాయులందరికీ ఆన్ డ్యూటీ ఇవ్వాలని కోరడం జరిగింది. జనవరి మాసంలో టెట్ పరీక్ష రాసేటి ఉపాధ్యాయులందరికీ ఆన్ డ్యూటీ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పక్షాన అధ్యక్షుడు కుంట రాములు, ప్రధాన కార్యదర్శి పంపరి ప్రవీణ్ కుమార్, 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలించిన వ్యవసాయ అధికారి రాజా లింగం

**గాంధారి మండలం, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని దుర్గం గ్రామం లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కోనగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజలింగం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు నుంచి మెక్కజొన్న కొనుగోలు చేసిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు లేకుండా మెక్కజొన్న కొనుగోళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ముందే తేమ శాతం పరిశీలించి ఆమోదం తెలపాలని సూచించారు. కొనుగోళ్ల సమయంలో తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని, రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## ఆర్టీసీ బస్సు బైక్ ఢీ..ఇద్దరికీ తీవ్ర గాయాలు

**నాగిరెడ్డి పేట్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):**

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయలపాలయిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలకేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం ఉదయం చోటుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎర్రకుంట తండా గ్రామానికి చెందిన బిచ్చు -మోతి దంపతులు తమ ద్విచక్ర వాహనంపై బంధువుల అంత్యక్రియల నిమిత్తం మెదక్ వెళు తుండుగా హైదరాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బైక్ డికోనడంతో భార్య భర్తలు ఇద్దరికి తలపై బలమైన గాయాలు అయ్యాయని,వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని 108 సహాయంతో ఈఎంటీ అనిల్,పైలట్ మహేష్ లు హుటాహుటిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ దంపతులను చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. వీరిలో బిచ్చు నాయక్ పరిస్థితి విషమంగా ఉందని,మోతి ఆరోగ్యం కొంచెం నిలకడగా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**రామారెడ్డి డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**



రామారెడ్డి గ్రామానికి చెందిన చాతర బోయిన శంకర్(53)మృతి చెందారు. బుధవారం ఈ ఘటన జరిగినట్లు స్థానిక ఎస్సై తెలిపారు. వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ఇంట్లో నుండి బయటకు పని పైన వెళుతున్నానని చెప్పి తన పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి న విషయం కుటుంబ సభ్యులకు తెలపడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. తదుపరి చికిత్స పొందుతూ మృతుడు శంకర్ ప్రాణాలు కోల్పోయాడు వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అని ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు,శంకర్ శవాన్ని పోస్ట్మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, మృతుడి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

## జీవాలకు నట్టల మందును తప్పనిసరిగా వేయించాలి



**ఎల్లారెడ్డి, డిసెంబర్-24(ప్రజా జ్యోతి)**

గొర్రెలకు, మేకలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్. అర్చన అన్నారు. నట్టల మందు నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని మాత్తమల్, వెల్లుట్ల, వెల్లుట్లపేట, బ్రాహ్మణపల్లి, జంగమాయిపల్లి తదితర గ్రామాల్లో నట్టల మందు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వైద్యులు పలు గ్రామాల సర్పంచులతో కలిసి జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,పశుసంవర్ధక సిబ్బంది తదితరులున్నారు.

## పశువులకు ఉచిత నట్టాల నివారణ పంపిణీ



**మోర్తాడ్ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండలంలోని వడ్డియట్ గండ్లపేట గ్రామంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం మేకలు గొర్రెలలో ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ చేశారు. నట్టాల నివారణ మందుల పంపిణీ వడ్డియాట్ గ్రామ సర్పంచ్ ఎర్రం శ్రీనివాస్ ఉపసర్పంచ్ అల్లూరి మహిపాల్ చేతుల మీదగా 1350 జీవాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవాల పెంపకదారులు నరేందర్ స్వామి మల్లయ్యా, సమరి సుమన్ భాను పాల్గొన్నారు. మరియు గండ్లపేట గ్రామంలో 280 జీవాలకు గ్రామ సర్పంచ్ ధని సుభాష్ ఉపసర్పంచ్ మామిడి శ్యామకళ నట్టాల మందుల పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవాల పెంపకదరులు కంది సత్యం కంది గంగాధర్ పశువైద్యాధికారి డా.గౌతమ్ రాజు సిబ్బంది తెసిమ్ ల్సా ప్రభాకర్ జమెల్ ప్రభాస్ పాల్గొన్నారు

## ఉచిత నట్టాల నివారణ మందు పంపిణీ

ఇందల్వాయి, డిసెంబర్ 24,( ప్రజా జ్యోతి న్యూస్):

మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో ఉచిత నట్టల నివారణ మందు ను పంపిణీ చేస్తున్నట్లు పశు వైద్యాధికారి గంగ ప్రసాద్ బుధవారం తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని సర్పంచ్ గుండు సుజాత శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 200 గొర్రె- మేకలకు ఉచిత నట్టల నివారణ మందును పంపిణీ చేయడం జరిగిందన్నారు. 18 మంది గొర్రె- మేకల పెంపకం దారులు జీవాలకు నట్టల నివారణ మందులను త్రాగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ( %ఇజశీ%) బాల గంగారం, సుజాత, గొర్రె మేకల పెంపకదారులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్‌లు, వార్డ్‌మెంబర్లకు సన్మానం

**- కాంగ్రెస్ బలోపేతానికి కలిసి పనిచేయాలి**
**- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ )డిసెంబర్ 24 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సన్మానించారు. నగరంలోని కంటేశ్వర్ బైపాస్‌లో ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే జక్రాన్‌పల్లి, అర్గుల్ గ్రామాలకు చెందిన వార్డ్ మెంబర్లు, సిరికొండ మండలం రావుట్ల గ్రామ వార్డ్ మెంబర్లను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్‌కు చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౌ%గ్రామ ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి



ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# శతాబ్దానికి పైగా జీవన సాక్షి

**పాకాల గ్రామంలో 116 ఏళ్ల బాదావత్ సోటిబాయి కన్నుమూత**

**నిజామాబాద్ రూరల్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి ప్రత్యేక):** కాలాన్ని జయించిన జీవితం%ౌ% తరతరాలను చూసిన కన్నులు%ౌ% ఒక శతాబ్దానికి పైగా కుటుంబాన్ని, సమాజాన్ని తన నడకతో నడిపించిన వృద్ధురాలు ఇక లేరు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన బాదావత్ సోటిబాయి (116) బుధవారం వృద్ధాప్య కారణాలతో మృతి చెందారు. ఆమె మరణంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.బాదావత్ సూటిబాయి సాధారణ వృద్ధురాలు కాదు. బ్రిటిష్ పాలన రోజుల్లో జన్మించి, స్వాతంత్ర్య భారతాన్ని చూసి, నేటి ఆధునిక కాలానికి సాక్షిగా నిలిచిన అరుదైన జీవన గాథ ఆమెది. కాలచక్రంలో ఎన్నో మార్పులు చూసినా, కుటుంబ విలువలు, సంప్రదాయాలు మాత్రం ఆమె చేతుల్లోనే నిలిచాయి.ఈమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కుమారులకు కుమార్తెలు, కుమార్తెలకు కుమారులు%ౌ% మునిమనుమల వరకు చూసి, కుటుంబ వంశవృక్షం విస్తరించడాన్ని కళ్లారా వీక్షించిన అదృష్టం ఆమెకే దక్కింది. మూడు తరాలు కాదు%ౌ% ఆరు తరాల బంధాన్ని అనుభవించిన అరుదైన జీవితం సూటిబాయిది.గ్రామస్థుల మాటల్లో చెప్పాలంటే



"ఆమె ఒక వ్యక్తి కాదు%ౌ% ఒక యుగం."

పిల్లలకి కథలు చెప్పడం, పెద్దలకు సలహాలు ఇవ్వడం, కష్టకాలంలో ధైర్యం చెప్పడం ఆమె సహజ స్వభావం. గ్రామంలో ఏ శు భకార్యం జరిగినా, ఏ విషాదం వచ్చినా ముందుగా గుర్తొచ్చే పేరు సూటిబాయిదే.ఆరోగ్యంగా, సరళ జీవన విధానంతో చివరి వరకూ జీవించిన ఆమె, వయసును ఎప్పుడూ బలహీనతగా మార్చు కోలేదు. కుటుంబ సభ్యులతో కలిసి ఉంటూ, ప్రశాంతంగా కన్నుమూయడం ఆమె జీవితం సాధించిన విజయంగా గ్రామస్తులు భావిస్తున్నారు.

బాదావత్ సూటిబాయి మరణం పాకాల గ్రామానికి తీరని లోటు. తరతరాలకు గుర్తుండిపోయే జ్ఞాపకంగా ఆమె జీవన గాథ నిలిచిపోతుంది

# ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు మెంబర్లు ముందుండాలి.

**దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్**

**బోధన్ డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)** ప్రజలతో మమేకమై పాలకవర్గంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వార్డు మెంబర్లు ముందుండాలని మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లను, పంచాయతీ సిబ్బందిని బుధవారం దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు మెంబర్ల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించేందుకు చొరవ చూపాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో సమన్వయంతో పని చేయాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లు నిమ్మపల్లి మహేష్ కుమార్ గౌడ్, గడ్డమిది విఠల్ గౌడ్, ఇప్ప సాయిలు, బెల్దరి లత రాజు, కాశిగల్ల చిన్న గంగాధర్ లను



శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తాజా మాజీ సొసైటీ డైరెక్టర్ పరుశురాం గౌడ్, తాడేం కృష్ణ, సాయన్న, అల్తాఫ్, సంతోష్ రెడ్డి, బోధస్ మహేష్, శ్రీకాంత్, సత్య గౌడ్, బాలరాజు గౌడ్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణలో పాల్గొన్న సిరికొండ జేఏసీ నాయకులు



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ నగరంలో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సిరికొండ మండల జేఏసీ తరఫున బండారి నరేష్ ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సామాజిక సంస్కరణల్లో సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధర్పల్లి సిరికొండకు చెందిన బండారి నరేష్, మేర రాజేశ్వర్, నారా బోయిన రాజేందర్, చెలిమేల నరసయ్య, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కిడ్స్ పార్క్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 24 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ పాఠశాలలో క్రిస్మస్ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రిస్మస్ ట్రీ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... క్రిస్మస్ అంటే క్రీస్తు జనన పండుగ, దీనిని ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటారుబీ ఈ పండుగ ప్రేమ, శాంతి, దానధర్మాలకు ప్రతీక, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, ఇళ్లను అలంకరించుకోవడం, క్రిస్మస్ చెట్లు, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, శాంతా క్లాజ్ వంటి సంప్రదాయాలతో ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఆసిఫ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జీకే తండా సర్పంచ్

**ఇందల్వాయి, డిసెంబర్ 24,( ప్రజా జ్యోతి న్యూస్):** మండల కేంద్రంలోని జీకే తండా గ్రామ సర్పంచ్ మహిపాల్,మరియు పాలకవర్గం బుధవారం రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**బోధన్ డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను చేతుల మీదుగా అందజేశారు. అలాగే వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరంటి లింగం, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు కరుటూరి సత్యనారాయణ, కృష్ణారావ్, శంకర్ నాయుడు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం.



**బోధన్ డిసెంబర్ 24(ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో బుధవారం శ్రీ బాలాజీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, కార్యదర్శి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు రుక్మాయి గంగాధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న నూతన పాలకవర్గాన్ని అభినందిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచును సన్మానించిన మాజీ సర్పంచ్.ఏకార్ పాషా.

**రెంజల్,డిసెంబర్ 24(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ తెలంగాణ శంకర్, ఉప సర్పంచ్ కుద్దుస్ ను సాటాపూర్ గ్రామ ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ అయినటువంటి ఏకార్ పాషా తన నివాసంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆయన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కు కోరారు. అనంతరం నూతన సర్పంచ్ తెలంగాణ శంకర్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇస్తూ సన్మానం చేసినటువంటి మాజీ సర్పంచ్ ఏకార్ పాషా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సాదిక్,హాజర్, తదితరులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు.

**రెంజల్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి ):**



రెంజల్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు లచ్చువార్ నితిన్ బుధవారం రోజున బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతోను మరా ్యదపూర్వ కంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు నితిన్ మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో గల సమస్యలను సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు తెలియజేస్తూ గ్రామాన్ని సందర్శించవలసిందిగా ఆయన కోరారు. అందుకుగాను సబ్ కలెక్టర్ వికాస్ మహాతో సానుకూలంగా స్పందించారు. అనంతరం సబ్ కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

## విజయవంతంగా ముగిసిన కాకతీయ విద్యాసంస్థల అకాడమిక్ మహోత్సవం

**నిజామాబాద్ డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)**

శ్రీనివాస రామానుజన్ జయంతి శ్రీ మాండవ వెంకటసుబ్బారావు తొలి కాకతీయ విద్యాసంస్థల ప్రెసిడెంట్ స్మారకంగా కాకతీయ ఒలింపియాడ్ స్కూల్స్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన అకాడమిక్ మహోత్సవం ఈరోజు ఘనంగా ముగిసింది. విద్యార్థుల సర్వతోముఖ వికాసాన్ని లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణాన్ని ఉత్సాహం మరియు ఉల్లాసంతో నింపింది.అకాడమిక్ మహోత్సవంలో భాగంగా స్పెల్లథాన్, టేడ్-కాకతీయ, క్విజ్‌తాన్, మ్యాథ్‌రత్న, అకాడమిక్ గేమ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్లు రజనీకాంత్, రామోజీ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చదువుపై ఆసక్తిని పెంపొందించడంలో ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ రామోజీ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన ప్రదర్శన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలో విజయం సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు మరియు వ్యక్తిగత మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమాన్ని మూడు రోజులుగా ఇంత ఘనంగా విజయవంతం చేయడంలో సహకరించిన మీడియా మిత్రులకు, మా కాకతీయ విద్యార్థుల తల్లిదండ్రులకు, అకాడమిక్ మరియు నాన్-అకాడమిక్ బృందాన్ని డైరెక్టర్లు అభినందించారు. ఇందుకు కృషి చేసిన లెక్చరర్లు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల అకాడమిక్, నాన్-అకాడమిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్ ను సన్మానించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు.

**రెంజల్, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైనటువంటి ఉపసర్పంచ్ మానస రాకేష్ ను రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గైని కిరణ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గైని కిరణ్ మాట్లాడుతూ మా తోటి చిన్ననాటి స్నేహితుడైనటువంటి మానస రాకేష్ ఉప సర్పంచ్ గా ఎన్నిక కావడం ఎంతో గర్వంగా ఉందని తెలియజేస్తూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

